క్లుప్తంగా

గుంటూరు వెళ్లి పింఛన్ అందజేత



గుంటూరు వెళ్లి వికలాంగ ఫించన్ అందిస్తున్న వలంటీర్లు జ్యోతి, లావణ్య

పాలకొల్లు సెంట్రల్: జిల్లా దాటివెళ్లి మరీ మహిళా వలంటీర్లు బుధవారం లబ్ధిదారుడికి పింఛన్ అందించారు. పాలకొల్లు పట్టణంలోని 16వ వార్డుకు చెందిన వికలాంగుడు వేగి నాగ వెంకట సత్యనారాయణ అనారోగ్యం రీత్యా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆ ప్రాంతం వలంటీర్ శెట్టి జ్యోతి తన సహ వలంటీర్ మేకా లావణ్యను తోడుగా తీసుకుని బుధవారం గుంటూరు వెళ్లి సత్యనారాయణకు రూ.3 వేలు వికలాంగ పింఛన్ అందజేశారు. ఈ నెల పింఛన్ అందదేమో? అనుకున్నామని కాని మహిళా వలంటీర్లు ఇంత దూరం వచ్చి పింఛన్ ఇవ్వడం చాలా సంతోషమని లబ్ధిదారుడు తెలిపారు.

నేడు యలమంచిలిలంకలో గడపగడపకు మన ప్రభుత్వం

యలమంచిలి: మండలంలోని యలమంచిలి లంక గ్రామంలో గురువారం ఉదయం 7 గంటల నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి కవురు శ్రీనివాస్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రైతులకు అండగా సీఎం జగన్



ములపర్రు సొసైటీ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అండగా నిలిచి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ములపర్రు హిందూ ముస్లిం వ్యవసాయ పరపతి సహకార సంఘ ఛైర్ పర్సన్ యాండ్ర మంగాదేవి అన్నారు. బుధవారం ములపర్రు సొసైటీ సమావేశంలో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఇచ్చిన హామీ మేరకు 21 రోజుల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ధాన్యం కొనుగోళ్లపై నిత్య పర్యవేక్షణ చేస్తూ అధికారులకు , రైతులకు సమన్వయం చేస్తూ అండగా నిలిచారన్నారు. అంతేగాకుండా సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

సేవా కార్యక్రమాలు చేపట్టాలి



నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పెనుగొండ: వ్యాపారస్తులు వ్యాపారంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆచంట ఛాంబర్ ఆఫ్‌కామర్స్ అధ్యక్షుడు కేతా రామకృష్ణ అన్నారు. బుధవారం ఆచంట మదన గోపాల స్వామి ఆలయ ప్రాంగాణంలో ఆచంట శెట్టి బలిజ వర్తక సంఘ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పెచ్చెట్టి శ్రీరామ్మూర్తి, కార్యదర్శి అరుణ్, కోశాధికారి పెచ్చెట్టి రామకృష్ణ, సభ్యులు బాల వెంకట రమణ, కుడిపూడి శ్రీనివాస్, జి శ్రీనివాస్, కడలి రామకృష్ణ పాల్గొన్నారు.

అర్హులందరికీ కొత్త పింఛన్లు

ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి

నరసాపురం: ఎవరి పింఛన్‌లు ప్రభుత్వం తొలగించడం లేదని, అర్హులైన వారికి కొత్త పింఛన్‌లు మంజూరు చేస్తాన్నామని ప్రభుత్వ ఛీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం ముదునూరి 30, 15 వార్డుల్లో పర్యటించారు. కొత్తగా పింఛన్‌లు మంజూరైన వారికి కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్‌లు తొలగిస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఓర్వలేక అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. గత టీడీపీ హయంలో పింఛన్ తీసుకుంటున్న వారు ఎవరో ఒకరు చనిపోతే ఈ స్థానంలో కొత్త పింఛన్ ఇచ్చేవారని గుర్తు చేశారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని పెంచుతూపోతున్నామని చెప్పారు. ఈ నెల నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ మొత్తాన్ని రూ.2750కు పెంచారని చెప్పారు ప్రతినెలా 1న తెల్లవారకముందే అందిస్తున్న పింఛన్‌లతో వృద్ధులు, వింతంతువులు, వికలాంగులు ఎంతో ఆనందపడుతున్నారని అన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



30వవార్డులో రూ 55లక్షతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ ఛీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు బుధవారం ఉదయం శంకుస్థాపనలు చేశారు. 30వ వార్డులో రూ.55 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 1వ వార్డులో రూ.14 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు, 2వ వార్డులో రూ.46 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు, 9వ వార్డులో నిర్మించే సీసీరోడ్డు, 10వ వార్డులో రూ.13 లక్షలతో నిర్మించే డ్రెయిన్, ఎన్టీఆర్ కాలనీలో రూ.39 లక్షలతో నిర్మించే సీసీ డ్రెయిన్, 26వవార్డులో రూ.31 లక్షలతో నిర్మాంచే సీసీ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేశారు. సాయంత్రం 21వ వార్డు పీచుపాలెంలో సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ అధికారులతో వార్డు అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ పాల్గొన్నారు.



పేరుపాలెం నార్త్‌లో పింఛన్ల పంపిణీ చేస్తున్న నాయకులు

పేరుపాలెం నార్త్‌లో

మొగల్తూరు: ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పింఛన్లను మండలంలోని ప్రతీ గ్రామంలోను పంపిణీ చేస్తున్నారు. బుధవారం పేరుపాలెం నార్త్ పంచాయతీలో నూతనంగా మంజూరైన పింఛన్లను ఏఎంసీ వైస్ చైర్మన్ కటికల సూర్యారావు, వైఎస్సార్ సీపీ నాయకులు అందే బుజంగరావు, పేరుపాలెం సుబ్రమణ్యం, చల్లా రాజా, నేదునూరి శ్రీనివాస్ తదితరులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి



కొడమంచిలిలో గడపగడపకూ మన ప్రభుత్వంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్రంలో బడుగు, బలహీన, దళితుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం కొడమంచిలిలోని తీర్థాల పుంత, టి మెరక, బీపీ చెరువుల్లో గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. తీర్థాల పుంతలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. టి.మెరకలో 130 మందికి స్థలాలను ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించడం జరిగిందని వివరించారు. గత అరవై సంవత్సరాలుగా మురుగు వెళ్లే మార్గం లేక ఇబ్బంది పడుతున్న టి.మెరక కాలనీ వాసులకు శాశ్వత పరిష్కారంగా మురుగు డ్రెయిన్ తవ్వించామని వివరించారు. అరుంధతీ పేటల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. నాడు–నేడులో రూ.16 లక్షలతో పాఠశాల అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జగజ్జీవన్‌రామ్‌ల ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. దళితులను సామాజికంగా రాజకీయంగా, ఆర్థికంగా ముందంజలో ఉంచాలన్న ధ్యేయంతో సీఎం జగన్ ఉన్నారన్నారు. అదే విధంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నారని తెలిపారు. ప్రజలంతా సీఎం జగన్ ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, మాజీ చైర్మన్ సుంకర ఇందిర, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, ఎంపీటీసీ సభ్యుడు యల్లమెల్లి బేబీ రాజేష్, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండేటి రమేష్, రైతు సంఘ అధ్యక్షుడు మన్నే సుబ్బారావు, దేవస్థానం ఛైర్మన్ బాల నాగు నరేష్, చింతపర్తి దుర్గా, కుసుమే నారాయణ మూర్తి, బొంతా సుబ్బారావు, పెదపూడి రాంబాబు, బొరుసు రాంబాబు, ఇంజేటి సుగుణరాజు, దండు సత్యనారాయణ రాజు, సరిళ్ల రామారావు, కేసరపల్లి నాగరాజు, వర్ధనపు రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

పాలకొల్లు సెంట్రల్: అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లూయిస్ బ్రెయిలీ 214వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన ఆరు చుక్కల బ్రెయిలీ లిపి వలన ప్రపంచంలో కొన్ని మిలియన్ మంది అంధులు చదువుకోవడానికి, జ్ఞానాన్ని సంపాదించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఎవరికైనా అంధులు కనిపిస్తే మీరు చదువుకోడానికి అవకాశం ఉందని వారిని విద్యవైపు మళ్లించేలా ప్రోత్సహించాలన్నారు. కళాశాల అధ్యాపకులు ఎస్.విక్టర్ డేవిడ్ దినకరన్, జీడీ శ్రీనివాస్, జి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

8న పల్లాలమ్మ జాతర

పెనుమంత్ర: మండలంలోని ఆలమూరులో ఉన్న శ్రీపల్లాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకూ జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం విలేకరులకు తెలిపారు. గ్రామంలో మంచినీటి చెరువుగట్టున ఉన్న ఈ అమ్మవారిని, మహోత్సవాలు ముందు గ్రామ నడివీధిలో ఉన్న వేప చెట్టుకింద ఉన్న పూరిగుడిసెలోకి తీసుకువచ్చి ప్రతీ రోజు పూజాధికాలు నిర్వహిస్తారని, 7 నుంచి 9వ తేదీ వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామోత్సవం నిర్వహిస్తారని పేర్కొన్నారు. అలాగే 8వ తేదీ రాత్రి గ్రామంలోని అనేక ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి, పల్లాలమ్మ అమ్మవారిని గ్రామంలో ఊరేగించి 9వ తేదీ ఉదయం ఆలయానికి పంపిస్తారని తెలిపారు.

పసలదీవిలో దీపోత్సవం



గోదాదేవి పూజలను పురస్కరించుకుని దీపోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని పసలదీవిలో మహిళలు దీపోత్సవం నిర్వహించారు. శ్రీమాన్ ముడుంబై వెంకటాచార్యుల ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచనాలు 20వ రోజుకు చేరుకున్నాయి. దీపోత్సవరం అనంతరం ప్రవచనాలు విన్న మహిళలు ప్రత్యేక పూజలు స్వామి వార్చిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ముఖ హాజరు తప్పనిసరి

యలమంచిలి: ప్రతి ఉద్యోగి సమయం తప్పకుండా తాను పని చేస్తున్న ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో ముఖ హాజరు తప్పనిసరిగా వేయాలని ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, బాలింతలు, గర్భిణులు, చిన్న పిల్లలు రక్తహీనత, బడి ఈడు పిల్లలు అందరూ స్కూలుకు వెళ్తున్నారా? లేదా? అనే అంశాలపై దృష్టి సారించి పని చేయాలని కోరారు. యలమంచిలిలంక గ్రామంలో గురువారం జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ కొత్త పింఛన్లు పంపిణీ చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ కాటూరి మాణిక్య వైభావతి, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి



కాళీపట్నం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మొగల్తూరు: విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి సూచించారు. బుధవారం కాళీపట్నం ఓరియంట్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాళీపట్నం, పాతపాడు, జగన్నాథపురం, నీటితిప్ప పాఠశాలలకు చెందిన 8వ తరగతికి చెందిన 112 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవురు సావిత్రి, వైస్ ఎంపీపీ కవురు సీతామహలక్ష్మి, సొసైటీ చైర్మన్‌లు అల్లూరి రంగరాజు, దొంగ నాగముని, వైఎస్సార్ సీపీ నాయకులు జక్కంశెటి ఏడుకొండలు, కవురు ఆదినారాయణ, కవురు సుబ్రహ్మణ్యం, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంఈఓ పుష్పరాజ్యం, పాఠశాల హెచ్‌ఎం జి.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ భవనాలు అభివృద్ధి చేయాలి



నడిపూడిలో మాలమహానాడు కమిటీ నియామక పత్రాలు అందిస్తున్న సరేళ్ల

పెనుగొండ: ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేసి శిథిలమైన ఎస్సీ కమ్యూనిటీ భవనాలను అభివృద్ధి చేయాలని మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు సరేళ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం నడిపూడిలో మాలమహానాడు సమావేశం నిర్వహించి గ్రామ ఉపాధ్యక్షుడిగా కుసుమే వెంకటేశ్వరరావు, యూత్ అధ్యక్షుడిగా గెద్దం రాజుకుమార్‌లను నియమించి నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు రొక్కాల విజయగాంధీ, పి.విజయకుమార్, జి.సురేష్, కె.ఆనంద్, కె.రవికుమార్, కె.అఖిల్, కె.శ్రీను, కె.బుజ్జిబాబు, పి.ఏడుకొండలు, వై.కిరణ్, పి.రమణ, జి.స్వామి, కె.వెంకటేష్ పాల్గొన్నారు.

లైఫ్ స్కిల్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కోర్సు ప్రారంభం



మాట్లాడుతున్న నన్నయ్య యూనివర్శిటీ ప్రొఫెసర్ జగన్‌మోహన్‌రెడ్డి

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థులు పాఠ్య ప్రణాళికతో పాటు లైఫ్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ సర్టిఫికెట్ కోర్సులు చేయడం వల్ల భవిష్యత్ కాలంలో ఎంతగానో ఉపయోగపడుతుందని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ ప్రొఫెసర్ బి.జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక బి.ఆర్.అర్ అండ్ జీ.కె.ఆర్ ఛాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో లైఫ్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో జాబ్ ఇంటర్వ్యూలకు ఈ కోర్సులు అదనపు అర్హతగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

7 నుంచి కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌పై శిక్షణ తరగతులు

పెనుగొండ: నెహ్రూ యువకేంద్ర యువజన వ్యవహారాలు, కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ, వారధి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్‌లు సంయుక్తంగా నాయకత్వ లక్షణాలు, కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌పై ఈ నెల 7,8,9 తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వారధి అసోసియేషన్ అధ్యక్షుడు కామాక్షి రవి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో విలేకర్లతో మాట్లాడుతూ శిక్షణ తరగతులు పెనుమంత్ర బ్లాక్ పరిధిలోని పెనుగొండ విశ్వతేజ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహిస్తామని వివరించారు. శిక్షణలో యోగ, క్రీడలు, కమ్యూనిటీ విజిట్, స్వచ్ఛ సంకల్పం, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక ఉన్నత స్థితి, కలిగిన ప్రతినిధులతో శిక్షణనిస్తామని 40 మంది యువతను మాత్రమే ఎంపిక చేస్తామని, 18 ఏళ్ల నుంచి 29 ఏళ్ల లోపు వయస్సు ఉన్న యువతీ యువకలు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 96423 59760, 86889 09394కు ఫోన్ చేయాలని సూచించారు.

వైకుంఠ ద్వార దర్శనానికి తిరుమల వెళ్లిన భక్తులు



ఏనుగువానిలంక నుంచి తిరుమల వెళ్తున్న భక్తులు

యలమంచిలి: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైకుంఠ ద్వార దర్శనానికి మండలంలోని ఏనుగువానిలంక గ్రామం నుంచి 49 మంది భక్తులు బుధవారం తిరుమలకు పయనమయ్యారు. ఈ సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ మన్నే కుమారస్వామి మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారంతో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా గ్రామాల్లో ఆలయాలు నిర్మిస్తున్నట్లు వివరించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ఈ రోజు బస్సులలో 425 మంది భక్తులను తిరుమల తీసుకువెళ్తున్నట్లు కుమారస్వామి చెప్పారు.

సీసలిలో రైతుల రాస్తారోకో



సీసలిలో రాష్ట్ర రహదారిపై రాస్తారోకో చేస్తున్న దృశ్యం

కాళ్ల: రైతు భరోసా కేంద్రం ద్వారా అమ్మిన ధాన్యాన్ని రంగు మారిందంటూ మిల్లు యాజమాన్యం తిరస్కరించటాన్ని వ్యతిరేకిస్తూ కాళ్ల మండలం సీసలి గ్రామం వద్ద రాష్ట్రీయ రహదారిపై ఆకివీడు మండలం చెరుకుమిల్లి రైతులు బుధవారం ఉదయం రాస్తారోకో నిర్వహించారు. చెరుకుమిల్లికి చెందిన వేగేశ్న శ్రీనివాసరాజు, పెద్దింటి జగన్మోహన్, పొట్నూరి శ్రీను, భలే కిచెన్ తదితరులు సుమారు 350 బస్తాల ధాన్యం లారీపై సీసలి రైస్ మిల్లుకు ఐదు రోజుల కిందట తీసుకొచ్చారు. రైస్‌మిల్ యజమాని ధాన్యం రంగు మారిందనే సాకుతో బస్తాకు రూ.వెయ్యికి మించి ధర చెల్లించడానికి ముందుకు రాకపోవడంతో రైతులు రాస్తారోకో చేపట్టారు. రైస్ మిల్లర్‌తో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, తహసీల్దార్ కృష్ణారావు, ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తదితరులు చర్చించారు. దీంతో ధాన్యానికి మద్దతు ధర చెల్లించేందుకు అధికారులు అంగీకరించారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్స్ సమర్పించాలి

అత్తిలి: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల లైఫ్ సర్టిఫికెట్ల ప్రక్రియ పూర్తి చేసుకోవాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక రామన్న పేటలో గల రిటైర్డు ఎంప్లాయీస్ భవనంలో లైఫ్ సర్టిఫికెట్స్ జీవన ప్రమాణం ద్వారా తీసుకుంటున్నామన్నారు. పెన్షనర్లు తమ ఆధార్‌కార్డు, మొబైల్‌ఫోన్ వెంట తీసుకురావాలని ఆయన కోరారు.

అర్హతే ప్రామాణికంగా పథకాల అమలు



పెనుమంత్ర గ్రామసభలో మాట్లాడుతున్న జిల్లా అభివృద్ధి అధికారి సీహెచ్ అప్పారావు

పెనుమంత్ర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని నవరత్నాల ద్వారా 9 పథకాలు అమలే కాకుండా 34 స్కీములను లబ్ధిదారులకు అందజేస్తున్నారని జిల్లా అభివృద్ధి అధికారి సీహెచ్ అప్పారావు అన్నారు. బుధవారం పెనుమంత్ర గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో ఏడాదిలో రెండు పర్యాయాలు మాత్రమే పంచాయతీలో గ్రామసభలు జరిగేవని, ప్రస్తుత ప్రభుత్వంలో నాలుగు పర్యాయాలు గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి మూడు నెలలకు గ్రామసభలు నిర్వహించి మూడు నెలలలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని చర్చించడమే కాకుండా గ్రామస్తుల తెలిపిన వివిధ సమస్యలపై చర్చించి పరిష్కారానికి గ్రామసభలలో చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ప్రతి పాఠశాలలోనూ అంగన్‌వాడీ సెంటర్‌లలోను బాలబాలికలు వేరువేరుగా టాయిలెట్స్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఆధార్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తున్నామని, కనీసం పదేళ్లకు ఒకసారైనా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.పూర్ణబాబ్జి, ఉప సర్పంచ్ భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు, ఎంపీటీసీ సభ్యుడు గండి రామారావు, గ్రామ కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.